# ప్రజాసమస్యల పరిష్కారానికి సర్కార్ శ్రీకారం



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 14 మార్చి , 2026 | పేజీలు :08

# మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

మహిళలు స్వయం శక్తితో ఎదిగి సమాజానికి స్ఫూర్తిగా నిలువాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.



వివరాలు మెయిన్‌లో...

# గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు..



## ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు..

## జిల్లాలో సరిపడా నిల్వాలు..

## సిలిండర్లను బ్లాక్ లో విక్రయిస్తే కఠిన చర్యలు..

## కలెక్టర్ చిత్ర మిశ్రా

**ప్రజాపక్షం/కరీంనగర్:** జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. జిల్లాలో గ్యాస్ కు నిలువలు సరిపడా ఉన్నాయని పేర్కొన్నారు. యధావిధిగా సరఫరా జరుగుతూనే ఉందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో గ్యాస్ సరఫరాపై పోలీసు సివిల్ సప్లై, రవాణా, విద్య ఆరోగ్య శాఖ తోపాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థితులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.. గ్యాస్ సిలిండర్లకు సంబంధించి జిల్లాలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు పాఠశాలల్లో గ్యాస్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి హాస్టలు పాఠశాల గురుకులాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. అదే విధంగా అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటల్లో అవసరమయ్యే గ్యాస్ కు సంబంధించి వైద్యాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలన్నారు..

2లో

# నేటి నుండి పదో తరగతి పరీక్షలు



34 కేంద్రాల్లో ఏర్పాట్లు
పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి
హాజరుకానున్న విద్యార్థుల సంఖ్య 7,317
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఈ నెల 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.

**34 కేంద్రాల్లో పరీక్షలు..**

పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట,

2లో



# ఇరాన్ అమెరికా యుద్ధం ఆపాలని శాంతి చర్చ జరపాలి

## సిపిఐ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/కోరుట్ల :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జగిత్యాల జిల్లా కౌన్సిల్ కార్యవర్గ సమావేశం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సిపిఐ ప్రభాకర్ భవన్లో శుక్రవారం రోజున జరిగింది.ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల కమ్యూనిస్టు శ్రేణులు ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని తదుపరి ఉద్యమాలు చేపట్టాలని నిధులు సేకరణ నిర్వహించాలని పార్టీ సభ్యత్వం పునరుద్ధరణ చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇరాన్ అమెరికా వెంటనే యుద్ధాన్ని ఆపాలని శాంతి చర్చలు జరపాలని ఈనెల 16న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా నేతలు ఇరుగురాల భూమేశ్వర్, ములుగురి హనుమంతు,వెన్న సురేష్ కొక్కుల శాంత,సుతారి రాములు,ఎండి ముక్రం, మొహమ్మద్ ఉస్మాన్, ఎండి అక్రమ,వెన్న మహేష్, రాజన్న, కిరణ్ శ్రీ గాదే దేవదాస్,ఎండి సమీర్,పాల్గొన్నారు

# గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు..

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రుల్లో గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా గ్యాస్ సిలిండర్ల ను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. పోలీసులు రవాణా శాఖ అధికారులు ఈ అంశంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్లో విక్రయించకుండా పోలీస్ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలు సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా 12 మంది అధికారులతో కలిసి డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కమిషనర్ ఆఫ్ పోలీస్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, డీఈవో, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్టీ డెవలప్మెంట్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ డిస్టిక్, డిఎం అండ్ హెచ్ ఓ, సేల్స్ మేనేజర్ హెచ్పీసీఎల్ బిపిసిఎల్ ఎల్పిజి డీలర్స్ సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు..

ఎప్పటికప్పుడు మానిటరింగ్ కమిటీ గ్యాస్ సరఫరా ఇబ్బందులపై పర్యవేక్షణ జరుపుతుందన్నారు. జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లను కమర్షియల్ గా వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 12వ తేదీన జిల్లాలో కమర్షియల్ గా వాడుతున్న 39 డొమెస్టిక్ సిలిండర్ లను అధికారులు సీజ్ చేశారని తెలిపారు. అదేవిధంగా 15 కేసులు నమోదు చేశారని చెప్పారు. గ్యాస్ సరఫరా పై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. యధావిధిగా విధిగా ఎప్పటిలాగానే గ్యాస్ సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9154249727 లో సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ నర్సింగారావు, డిసిపి వెంకట్ రమణ, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల ఫడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మ రాధా కిషన్, హరికృష్ణ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్(బాయ్స్) గంభీరావుపేట్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్(బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**144 సెక్షన్ అమలు..**పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు.

**పర్యవేక్షణకు బృందాలు..** పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెం డెంట్లు 34, డిపార్ట్ మెంటల్ అధికారులు 34, సిట్టింగ్ స్క్వాడ్ 34, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు టీంలు, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్స్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్స్, కస్టోడియన్ అధికారులను నియమించారు.

**ప్రశాంతంగా పరీక్షలు రాయాలి..** పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పరీక్షా సమయనికంటే ముందే చేరుకోవాలి.

## స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు ప్రారంభం



**ప్రజాపక్షం/చొప్పదండి:**మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను శుక్రవారం మండల విద్యాధికారి పి.మోహన్ ప్రారంభించారు. ఎంపిపిఎస్ బాలురు, బాలికలు చొప్పదండి, ఎంపిపిఎస్ పెద్దకుర్మపల్లి విధ్యార్థులు ఎంపిక పోటీల్లో పాల్గొనగా వివిధ అంశాల్లో క్రీడా సామర్ధ్యాన్ని పరిశీలించారు. ఈ సంధర్భంగా ఎంఈవో, ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో జరిగే స్పోర్ట్స్ స్కూల్ లో అడ్మిషన్ పొందినట్లయితే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని స్పోర్ట్స్ రిజర్వేషన్ కోటాలో ఉద్యోగం పొందే అవకాశం ఉంటుందని, మండల స్థాయిలో ఎంపికైన వారికి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు తగిన క్రీడా శిక్షణ పాఠశాలలో ఇవ్వబడునని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకరులను జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్కు పంపడం జరుగుతుందని, మండల ఎస్జిఎఫ్ సెక్రటరీ కె.కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో జడ్ పిహెచ్ఎస్ ఆర్నకొండ ఫిజికల డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఉమ, సునీత, రేవతి, సరితలు పాల్గొన్నారు.

## కొత్త కలెక్టరేట్ను సుందరంగా తీర్చిదిద్దండి

### అధికారులకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం



**ప్రజాపక్షం/కరీంనగర్:**మిగిలిపోయిన పనులను సత్వరమే పూర్తి చేసి కొత్త కలెక్టరేట్ ను సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కొత్త కలెక్టరేట్ ను సందర్శించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ మ్యాపును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫినిషింగ్ పనులు మిగిలి ఉన్న పనులు సత్వరమే పూర్తి చేసి కలెక్టరేట్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణం ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు విద్యుత్ పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రతి అంతస్తులో ఎక్కడా ఎలాంటి పనులు పెండింగ్లో ఉంచవద్దన్నారు. వీటిపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరా పైపులైను పనులు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అన్ని పనులను సత్వరమే పూర్తి చేసి కలెక్టరేట్ ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు పనుల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో కే.మహేశ్వర్, ఆర్అండ్బి ఈఈ నరసింహాచారి, ఎలక్ట్రికల్ ఈఈ కమలేష్, అధికారులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్స్ డే




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రపంచ ల్యాబ్ టెక్నీషియస్ డే పురస్కరించుకొని శుక్రవారం రోజున పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిన్ డెంట్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్ విజయ కుమార్ ఆర్ఎంవో ల ఆద్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో మరియు టీ హాబ్ ల్యాబ్ టెక్నిషియన్స్ అందరూ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ అందరు సమయ పాలన పాటిస్తూ పేషెంట్ కు సకాలంలో ల్యాబ్ రిపోర్ట్స్ అందిస్తు రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టారని కొనియాడారు. ఈ సందర్భంగా టిన్ జీవోస్ మెడికల్ ఫోరం అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లడుతూ తోటి ల్యాబ్ టెక్నిషియన్ మిత్రులందరు ప్రతి రోజు మీరు పేషెంట్ రోగ నిర్థారణ సమయంలో పేషెంట్ యొక్క వివిధ రకాలైన నమూనాలు.. శాంపిల్స్ కలక్ట్ చేయడంలో ల్యాబ్ టెక్నిషియన్లు వ్యాది లకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ నాణ్యమైన రిపోర్ట్స్ అందించాని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ల్యాబ్ టెక్నిషియన్స్ అధ్యక్షులు ఊర కృష్ణ కుమార్ , ప్రదాన కార్యదర్శి సిద్ధ మధు పెద్దపల్లి జిల్లా ల్యాబ్ టెక్నిషియన్స్ అందిరికి ల్యాబ్ టెక్నిషియన్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్ మిత్రులు పాల్గొన్నారు.

## స్పెల్లింగ్ బీ జాతీయస్థాయి పోటీలకు సరస్వతి విద్యార్థి

**ప్రజాపక్షం/రామడుగు:**జాతీయ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీలకు మండలంలోని వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ స్టూడెంట్ ఉప్పు అన్విత ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల నిజామాబాద్ లో నిర్వహించిన జోనల్ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీల్లో అన్విత తృతీయస్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతరం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అన్వితను విశ్వం ఎడ్యుటెక్ జోనల్ హెడ్ వినాయక్, ఇంటర్నేషనల్ మెమొరీ ట్రైనర్ దైవాల వేణుకుమార్, స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ అభినందించారు.

## విద్యార్థులకు చెస్ బోర్డుల పంపిణీ

**ప్రజాపక్షం/ రామడుగు:**మండలంలోని 32 ప్రభుత్వ పాఠశాలలకు ముసుగు శ్రీనివాసరెడ్డి ఎన్నారై సహకారంతో పాఠశాలలో చదువుతున్న ప్రతి 20 మందికి ఒక్క చెస్ బోర్డు చొప్పున 106 చెస్ బోర్డులను శుక్రవారం విద్యార్థులకు మండల విద్యాధికారి రంగనాథ శర్మ అందజేశారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి రంగనాథ శర్మ మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి మంచి అలవాట్లు కలిగి ఉండాలని, మేదో సంపత్తి ఎదుగుదల, ఆత్మవిశ్వాసం, సరియైన నిర్ణయాలు తీసుకోవడం, మంచి భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశాలు పెంపొందించే దిశగా ముందుండాలని పేర్కొన్నారు. సీనియర్ ఫిజికల్ డైరెక్టర్, కే.సురేష్ చెస్ నెట్వర్క్ ప్రోగ్రాం మేనేజర్, విద్యాసాగర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పా ల్గొన్నారు.

## కరాటేలో సరస్వతి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆద్వర్యంలో శుక్రవారం సరస్వతి హైస్కూల్లో నిర్వహించిన కరాటే పోటీల్లో పాఠశాలకు చెందిన సుమారు 70 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. కరాటేలో వివిధ స్థాయి బెల్టులను, సర్టిఫికెట్లను పాఠశాల కరాటే శిక్షకుడు పుల్లూరి శ్రీనివాస్ శిక్షణలో ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఎగ్జామినర్ కె.వసంత్ కుమార్ పర్యవేక్షణలో సాధించారు. బెల్టులను వసంత కుమార్ తో పాటు గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు అందించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ మిట్టపెల్లి రాజశేఖర్ తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ మిట్టపల్లి మాధవితో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## బండి సంజయ్ ఆధ్వర్యంలో కొండగట్టుకు పాదయాత్ర




**ప్రజాపక్షం/కరీంనగర్:**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ccఅంజన్న ఆశీర్వాద యాత్రee పేరుతో జరుపతలపెట్టిన ccమహా పాదయాత్రee నేడు కరీంనగర్ నుండి ప్రారంభం కానుంది. ఈ పాదయాత్ర కు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. మున్సిపల్,పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పక్షాన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచులు 108 మంది, 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, బీజేపీ శ్రేణులతో కలిసి నేడు పాదయాత్రగా బయలుదేరుతున్నారు.

**పాదయాత్ర ప్రారంభమయ్యేదిలా....**

ఉదయం 6 గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు బండి సంజయ్ చేరుకుని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడికి చేరుకున్న కార్యకర్తలతో కలిసి కొండగట్టుకు కాలినడకన బయలుదేరుతారు. కొత్తపల్లిలో స్థానిక కార్పొరేటర్లు వాసాల రమేశ్, వేముల కవిత చంద్రశేఖర్, హరిప్రసాద్ పాదయాత్రకు ఘన స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి రామడుగు, వెదిర, కురిక్యాల మీదుగా గంగాధర చేరుకుంటారు. అక్కడే స్థానిక వీఏఎస్ ఫంక్షన్ హాలులో కాసేపు సేద తీరుతారు. కార్యకర్తలంతా అక్కడే మధ్యాహ్నం భోజనం చేస్తారు. అనంతరం వెంకటయ్యపల్లి, పూడూరు, దొంగలమర్రి, మీదుగా కొండగట్టు ఘాట్ రోడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా అంజన్న ఆలయం వద్దకు వెళ్లి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. పాదయాత్ర పొడవునా కొండగట్టుకు నడిచే వెళ్లే భక్తులకు ఇబ్బంది లేకుండా మంచి నీళ్లు, మజ్జిగ, పులిహోర సహా అన్ని ఏర్పాట్లు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, భక్త మండళ్లు ముందుకు వచ్చాయి. మరోవైపు మేము సైతం అంటూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారు. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా భక్తి పాటలు, డీజే సౌండ్, డప్పు సప్పుళ్లతో నభూతో నభవిష్యత్ అనేలా అంజన్న ఆశీర్వాద యాత్ర ను విజయవంతం చేయాలని బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణ గుడేటి రెడ్డి సంఘం లో 36 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 14 లక్షల 36 వేల రూపాయల విలువగల చెక్కులను,15 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.అనంతరం గల్ఫ్ లో మరణించిన రాయికల్ కి చెందిన తోట ధర్మయ్య ,,అల్లీపూర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్ కుటుంబ సభ్యులకు 5 లక్షల చొప్పున ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. అనంతరం రాయికల్ పట్టణ ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్ లో దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్, కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో చిరంజీవి,ఎంపీవో సుష్మా,వైస్ చైర్పర్సన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి,మాజీ చైర్మెన్ మోర హనుమండ్లు,సీనియర్ నాయకులు రాజి రెడ్డి,ఏనుగు మల్లారెడ్డి,కోల శ్రీనివాస్,రవీందర్ రావు, పడిగేల రవీందర్ రెడ్డి,సురేందర్ నాయక్,బెజ్జంకి మోహన్, శేఖర్ రెడ్డి, అనుపురం శ్రీనివాస్ గౌడ్, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్,యం ఏ ముఖీద్,తిరుపతి గౌడ్,సర్పంచులు,కౌన్సిలర్ లు,నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసి కేంద్రాలను సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి ముగ్గురు చీఫ్ సూపరిండెంట్ లు, 30 మంది ఇన్విజిలేటర్లు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.కాగా మూడు పరీక్ష కేంద్రాలలో 436 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

# ప్రతి విద్యార్థి మెరుగైన ఉత్తీర్ణత సాధించాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్:**ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తు లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని పరీక్షలు బాగా రాసి మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దామెర రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సిర్పూర్ ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పేర్లు,పెన్నులను శుక్రవారం పంపించేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జలంధర్ రమేష్ ,రాజమణి ,జ్యోతి, నాయకులు ఆకుల రవి, తదితరులు ఉన్నారు.

# యుద్ధ నివారణకు భారత ప్రభుత్వం కృషి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని నివారించడానికి భారత ప్రభుత్వం కృషి చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో శుక్రవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అమెరికా సామ్రాజ్యవాదంతో ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై యుద్ధం చేస్తుండడంతో దీని ప్రభావం యావత్ ప్రపంచంపై పడుతోందన్నారు. శాంతికాముక దేశంగా పేరున్న అమెరికా మరో దేశంపై దాడి చేయడం సరికాదన్నారు. క్రుడాయిల్ ధర పెరగడంతో వాణిజ్య అవసరాలకు వినియోగించే కుకింగ్ గ్యాస్ ప్రభావం పాఠశాలల వసతి గృహాల పడుతోందన్నారు. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లిన తెలంగాణ వాసులు లక్షల్లో ఉన్నారని యుద్ధ ప్రభావంతో వారి క్షేమం కోసం ఇక్కడి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన వంట గ్యాస్ ధర వినియోగదారులపై పడకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, పుప్పాల అశోక్, కల్లెపెల్లి దుర్గయ్య, చంద రాధాకిషన్ రావు, గాజుల రాజేందర్ తదితరులు ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు అత్యధిక డిమాండ్

రైతులు వ్యవసాయంలో అధిక ఆదాయం వచ్చే పంటను సాగు చేయాలి



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర శిక్షణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు శుక్రవారం సిద్దిపేట జిల్లా నరిమెట్లలో ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ సందర్శన, శిక్షణ మార్కెటింగ్ అవగాహన కార్యక్రమానికి వెళుతున్న బస్సును జెండా ఊపి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మారుతున్న నూతన సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయ సాగు చేయాలని ఎమ్మెల్యే అన్నారు. రైతులు వ్యవసాయ సాగులో అధిక ఆదాయం అర్జించాలంటే మార్కెట్ పరిస్థితులు అర్థం చేసుకొని డిమాండ్ ఉన్న పంటల వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. నేడు దేశంలో ఆయిల్ పామ్ పంట సాగుకు అత్యధిక డిమాండ్ ఉందని ఆయిల్ పామ్ లో అంతర పంటలు సైతం సాగు చేపట్టి రైతులు ఆదాయం పొందవచ్చు అని అన్నారు. జగిత్యాల జిల్లా రైతులు ఆయిల్ పామ్ సాగు పై దృష్టి సారించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,జగిత్యాల జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత, సాంకేతిక ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్, హార్టికల్చర్ అధికారి స్వాతి, జిల్లా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు చేయూత

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :**గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతను అందిస్తున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి నలుగురు గల్ఫ్ కార్మికులు ఇటీవల కాలంలో గల్ఫ్‌లో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి మంజూరైన రూ. 20 లక్షల విలువగల ప్రొసిడింగ్ పత్రాలను, జగిత్యాల పట్టణ, అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేసి మాట్లాడారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మిక కుటుబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల పరిహారం ఇవ్వడం చాలా గొప్ప కార్యక్రమమన్నారు. గత ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ పేదింటికి అండగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, తహసీల్దార్ రాంమోహన్, నాయకులు బాలె శంకర్, మహేశ్వర్ రావుచ బాల ముకుందం, గద్దం నారాయణ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కట్ల రాజేందర్, సర్పంచ్‌లు గంగాధర్, మహేష్, కౌన్సిలర్లు పవిత్ర, హరీష్ తదితరులు ఉన్నారు.

# మొల్లబాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణ

**ప్రజాపక్షం/జగిత్యాల :** వాల్మీకి రాసిన రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి ఐదు రోజుల్లో అందరికి అర్థం అయ్యే విధంగా రచించిన మహిళా కవయిత్రి కుమ్మర మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని శాలివాహన సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో ఉన్న శాలివాహన సంఘ భవనంలో శుక్రవారం మొల్లమాంబ 585వ జయంతి వేడుకలను లింగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు సిరికొండ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి కృష్ణతో పాటు వార్డు కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్ తదితరులు మొల్లమాంబ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. 16వ శతాబ్దంలో శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ గుర్తింపు పొందిందన్నారు.మహిళలలో పాటు కుమ్మరి కులస్తులు మొల్లమాంబను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతూ ఆమె ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం జిల్లా కేంద్రంలో మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా జగిత్యాల ప్రాంత నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు శంకరయ్య, జిల్లా వృత్తి విభాగం అధ్యక్షుడు మామిడిపెల్లి మహిపాల్, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు చింతకింది నరేష్, జిల్లా కోశాధికారి సిరికొండ రాజన్న, సహాయ అధ్యక్షుడు సిరికొండ వెంకటి, కోశాధికారి అనీల్, ఉపాధ్యక్షుడు గంగాధర్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, నాయకులు తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ పనుల సందర్శన



**ప్రజాపక్షం/చొప్పదండి:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రావు , కోనేరుపల్లి గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజుతో కలిసి ఉపాధి హామీ పనులను సందర్శించారు. నర్సరీలో మొక్కల షిఫ్టింగ్, గ్రేడింగ్ విధానాలపై కూలీలకు సలహాలు, సూచనలు చేశారు. పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అక్షయ పాత్ర వంటిదని, ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కోలపురి మమత, కార్యదర్శి త్రిదండపాణి శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ జగదీష్, గజ్జెల అశోక్, మొగిలి పాల్గొన్నారు.

# అంజన్న ఆశీర్వాద పాదయాత్ర

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

**ప్రజాపక్షం/చొప్పదండి:**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టే నేటి కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి ఆలయం నుంచి ప్రారంభమై పాదయాత్రగా కొండగట్టుకు చేరుకుని ఆంజనేయ స్వామి సన్నిధిలో మొక్కులు చెల్లించుకుంటారని వివరించారు. పార్టీ నాయకులు ,అభిమానులు, ప్రజాప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

# వైకుంఠధామం అధ్వాన్నం.. అంతిమయాత్ర అగచాట్లు

**ప్రజాపక్షం/శంకరపట్నం :**మండల పరిధిలోని వంకాయగూడెంలో నిర్మించిన వైకుంఠధామం నాణ్యత లోపంతో కూలిపోయే స్థితికి చేరింది.గత పాలకుల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి దాపురించిందని,విద్యుత్ సరఫరా లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.మృతదేహాల ఖననానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ,సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టి వాడుకలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# లారీ బైక్ ఎదురెదురుగా ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండల పరిధిలోని మొలంగూర్ క్రాస్ రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఓ ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా ఒక్కరి పరిస్థితి విషమంగాఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామానికి చెందిన వంగల సంపత్‌రెడ్డి,అంతడుపుల నరేష్ అనే వ్యక్తులు మొలంగూర్ శివారులో జాతీయ రహదారి ప్రక్కనగల ఫంక్షన్ హాల్‌లో శుభ కార్యానికి వెళ్లి తిరిగి కేశవపట్నం వైపు నుండి స్వగ్రామం మెట్‌పల్లి కి వస్తుండగా మార్గమాధ్యంలోని క్రాస్ రోడ్డు సమీపంలో లారీ ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ఘటనలో సంపత్‌రెడ్డి,నరేష్‌లు రోడ్డుపై పడగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న 108 సిబ్బంది గాయపడ్డ వారిని అంబులెన్స్‌లో చికిత్స అందిస్తూ హుజూరాబాద్ ప్రభుత్వ హాస్పత్రికి తరలించారు.

# క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక పోటీలు

**ప్రజాపక్షం /పెగడపల్లి :** క్రీడా పాఠశాలల్లో 2026 –27 విద్యా సంవత్సరానికి గాను నాలుగో తరగతిలో ప్రవేశాల కోసం అప్లై చేసుకున్న బాల బాలికలకు ఈ నెల 16వ తేదీన ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు పెగడపల్లి మండల విద్యాధికారిని సులోచన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెగడపల్లి మండల పరిధిలోని బాల బాలికల కోసం స్థానిక జెడ్పీహెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్ నందు ఈ ఎంపికలు జరుగుతాయని అన్నారు.అభ్యర్థులు ప్రస్తుతం మూడవ తరగతి చదువుతూ తేదీ 01.09.2017 నుండి 31.08.2018 మధ్య జన్మించి ఉండాలని,తమ వెంట జనన ధృవీకరణ పత్రం, స్టడీ సర్టిఫికెట్లను తప్పనిసరిగా తీసుకొని ఈనెల 16న ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మ ణ్ తో కలిసిమండల పశు వైద్యాధికారి కళ్యాణి పశువులకు శుక్రవారం గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా చర్యలు తీసుకుంటున్నారు. గాలికుంటు వ్యాధి రాకుండా ఉండేందుకు ముందస్తుగా టీకాలు తప్పనిసరి వేయించాలని సర్పంచ్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి. కళ్యాణిగోపాలమిత్ర సారయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** హార్టికల్చర్ వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని హరిపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రైతులకు కూరగాయల విత్తనాలను సర్పంచ్ మెంగని సమత తిరుపతి,హెచ్ ఇ ఓ రాజశేఖర్,గ్రామ కార్యదర్శి నవ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి,రామంచ స్వరూప రాజేష్,రైతులు పాల్గొన్నారు.

## అడవి శ్రీరాంపూర్‌లో డ్రైనేజ్ పూడిక తీత పనులు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని పలు వీధుల్లోని డ్రైనేజీ పూడికతీత పనులు, పారిశుద్ధ్య నిర్వహణకు పనులు గ్రామ సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందిచే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులకు వ్యాధులు ప్రబలకుండా మురుగు కాల్వల్లోని పూడికను తొలగించే పనులను గ్రామ పంచాయతీ సిబ్బంది క్రమం తప్పకుండా చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు ఈ పనులను పర్యవేక్షిస్తూ, నిలిచిన నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాల్వల పూడిక తీత అనంతరం దోమల నివారణకు గాను బ్లీచింగ్ పౌడర్ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## పెన్షన్ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ దాన్ పెన్షన్ పథకాన్ని ప్రతి ఒక్క కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మెట్పల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్ అన్నారు. కాగా శుక్రవారం మండల కేంద్రంలోని మానస మీసేవ ముందర పెన్షన్ స్కీం పై అవగాహన కల్పించారు. 18 నుండి 40 సంవత్సరాల అన్ని రంగాల వయసు గల కార్మికులు ఈ పథకానికి అర్హులని 60 సంవత్సరాల తర్వాత ప్రతినెల 3000 రూపాయల పెన్షన్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానస మీసేవ నిర్వాహకుడు గంప మనోహర్, శంకర్ ,రాజశేఖర్ ,రాంప్రసాద్ ,మోరపు గంగారాజం, రవీందర్ ,లేబర్ కార్డుకార్మికులు,తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

### మండల విద్యాధికారి హరి ప్రసాద్

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యపూర్ ఆదర్శ పాఠశాలలో నిర్వహించనున్న పదవ తరగతి విద్యార్థుల పరీక్షల కేంద్రంలో 233 విద్యార్థులు పరీక్ష లకు హాజరు అవుతున్నారని తెలిపారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఉదయం 9 గంటల. నుండే పరీక్ష కేంద్రములోనికు అనుమతి ఉంటుందని 9గంటల 35 నిమిషాల తర్వాత విద్యార్థులను పరీక్ష కేంద్రములోనికి అనుమతించారని, విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 8 గంటల 45 నిమిషాల కంటె ముందే చేరుకోవాలని,పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తో పాటు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఎవరికీ అనుమతించబడవు. కావున విద్యార్థులు, తల్లిదండ్రులు తదనుగుణంగా ఏర్పాటుచేసుకోవలిసిందని నిర్వాహకులు, ఇన్విజిలేటర్స్ పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా బాధ్యత వహించాలని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.విద్యార్థులు ఒక పరీక్ష అయిపోయిన తర్వాత మరో పరీక్ష కోసం పాఠశాలకు వెళ్లి సంసిద్ధులు అయ్యేటట్లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోని అత్యుత్తమ ఫలితాల సాధన కొరకు కృషి చేయాలని అన్నారు.

# సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం చేయాలి

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్




**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :**మారుతున్న ఆధునిక కాలంలో రైతులు సాంకేతికతను ఉపయోగించి వ్యసాయం సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లాలోని నర్మెటకు ప్రత్యేక బస్సులో తరలి వెళుతున్న రైతుల విజ్ఞాన యాత్రను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రైతులు వ్యవసాయ సాగులో ఆదాయం ఆర్జించేందుకు మార్కెట్ పరిస్థితులను అర్థం చేసుకుని డిమాండ్ ఉన్న పంటల సాగు వైపు మొగ్గు చూపాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు అత్యంత డిమాండ్ ఉన్న పంట అని రైతులకు వివరించారు. రైతులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని పంటల దిగుబడిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత, సాంకేతిక ఉద్యానశాఖ అధికారి శ్యాం ప్రసాద్, హార్టికల్చర్ అధికారి స్వాతి తదితరులు ఉన్నారు.

# ప్రమాదకర గుంతలు.. జర పట్టించుకోండి సార్లూ ....



**ప్రజాపక్షం /మల్లాపూర్:**మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామ నడి ఒడ్డున రహదారి పక్కనే ప్రమాదకరమైన గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. గ్రామంలోని రహదారి కింద నుండి వెళ్లే ఎస్సారెస్పీ కెనాల్ కోసం నిర్మించిన సైడ్ వాల్ పూర్తిగా ధ్వంసమై పక్కనే పెద్ద మొత్తంలో గుంతలు ఏర్పడడంతో అటుగా వచ్చే ప్రయాణికులు గమనించక ప్రమాదాలకు గురవుతున్నారు. సైడ్ వాల్ నిర్మించి గుంతలు పూడిస్తే ప్రమాదాలు అరికట్టొచ్చని సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గ్రామ సర్పంచ్ సయ్యద్ సాయిదా బి హైదర్ అధికారుల పనితీరుపై మండిపడుతున్నారు. ఇటీవలే గుంతలను గ్రహించక ప్రమాదాలు జరిగిన వాహనచోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అంటూ కోపోద్రిక్తులైతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారిని ఆనుకుని ఉన్న గుంతలను పూడ్చి కాల్వకి ఇరువైపులా సైడ్ వాల్ నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

# నేడు విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల, తక్కల్లపెల్లి , మద్దుట్ల 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో నెల వారి నిర్వహణ మరమ్మత్తులు,రాంపూర్ 11కెవిసబ్ స్టేషన్ లో నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఎరెక్షన్ పనులు జరుగుతున్నందున శనివారం మల్యాల, తక్కళ్ళపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 5.30 వరకు,మద్దుట్ల సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంటల వరకు అలాగే రాంపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు మల్యాల,రామన్నపేట ట్రాన్స్‌కోఈవో లు,ఏఈ దయానంద, ఆకునూరి శ్రీనివాస్ లు తెలిపారు. దీనివలన మల్యాల, తక్కల్లపల్లి, రాంపూర్, మద్దుట్ల సబ్‌స్టేషన్ పరిధిలో మల్యాల,ముత్యంపేట నూక పెల్లి ,రాజారం,మల్యాల క్రాస్ రోడ్,తక్కల్లపల్లి,మానాల మ్యాడం పెల్లి,రాంపూర్ ఓబులాపూర్,వడ్డెర కాలనీ,మధుట్ల ,రామన్నపేట, గొర్రెగుండం,పోతారం,నూకపెల్లిల గ్రామ వ్యవసాయ బావులకు గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ లువివరించారు.కావున వినియోగదారులు రైతులు సహకరించాలని కోరారు.

## మున్సిపల్ బడ్జెట్ సమావేశం




**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన 202627 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీనియర్ అకౌంటెంట్ రాందాస్ అంచనా ఆదాయ వ్యయాలకు గాను 3 కోట్ల 3 లక్షలు చూపించగా ఇతరత్రా గ్రాంట్స్ 19 కోట్ల 47 లక్షలు కలుపుకుని రెండింటి మొత్తం అంచనా బడ్జెట్ 202627 కు గాను 22 కోట్ల 50 లక్షలు ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లుగా కమిషనర్ మామిల్ల శ్రీనివాసరావు ప్రకటన ద్వారా తెలిపారు.మున్సిపల్ వైస్ చైర్మన్ ఐ.రామయ్య,కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సర పరీక్ష ప్రశాంతం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సర పన్నెండవ రోజు పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సర కెమిస్ట్రీ II / కామర్స్ II / భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4253) మంది హాజరు కావాల్సి ఉండగా,(4166)మంది హాజరు కాగా,(87) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 97 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ దినోత్సవం

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలోని ప్రపంచ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్న సంతోష్ గౌడ్ ను సామాజిక సేవకులు బత్తిని నాగరాజు చేతుల మీదుగా ఘనంగా శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ ల సేవలు అభినందనీయం అని రోగా నిర్ధారణ లో ల్యాబ్ టెక్నీషియన్ ల పాత్ర కీలకంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోద్దులశివ కుమార్, సంజీవ్ రాచకొండ వెంకటేష్,బాపురపు రాజీవ్,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన

**ప్రజాపక్షం/పెగడపల్లి :** మండలంలోని నామాపూర్ అంగన్వాడీ కేంద్రం1లో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్ హాజరై ఆరు నెలల నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధి అంగన్వాడీ కేంద్రాల ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. చిన్నారులకు పోషకాలతో కూడిన సమతుల్య ఆహారం అందించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు.ఆరు నెలలు దాటిన తర్వాత అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం సరఫరా చేసే బాలామృతం వంటి అనుబంధ ఆహారాన్ని అందించడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు.అంగన్వాడీ టీచర్ చంద్రకళ,ఆశ కార్యకర్తలు, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/పెగడపల్లి :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పెగడపల్లి మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక మసీదు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సాయంత్రం ఉపవాస దీక్ష విరమణ (ఇఫ్తార్) సమయంలో ముస్లిం సోదరులు సమిష్టిగా ప్రార్థనలు (దువా) నిర్వహించి, మరియు గ్రామ సుభిక్షం కోసం ప్రార్థించారు. అనంతరం మాజీ మార్కెట్ చైర్మన్ స్వయంగా ముస్లిం సోదరులతో కలిసి కూర్చుని ఇఫ్తార్ విందు ఆరగించారు. ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రాముల గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, కాంగ్రెస్ మండల నాయకులు ఐలేని వంశీధర్ రావు, కడారి తిరుపతి,పురుషోత్తమ అనిల్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,ముదిగంటి పవన్ రెడ్డి, నీరెడ్డి రాజేందర్, మల్యాల ఎల్లయ్య, పుల్కంజలపతి,ముస్లింమత గురువులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతి పెళ్లికి రూ.10 వేల సహాయం అందజేత



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన బొడ్డు సరోజన గట్టయ్య కూతురు లలిత వివాహం వేడుకలు జరిపించగా ఈ వివాహానికి గ్రామ సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పదివేల పదహారు రూపాయలను కానుకగా అందజేశారు.వారి వెంట ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్ ,వార్డు సభ్యులు రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మిడి మల్లే ష్,పూదరి మహేందర్,దాసరి రవి గౌడ్, కట్కూరి రాజిరెడ్డి, డాక్టర్ సదనందం, కొలిపాక చంద్రయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ డివిజన్‌లో 12వ రోజు జరుగుతున్న వ్యాపార వాణిజ్య శాస్త్రం పేపర్ రెండు, రసాయన శాస్త్రం పేపర్ రెండు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి టి.రవికుమార్ తెలిపారు. బోధన్ డివిజన్‌లోని అన్నీ పరీక్ష కేంద్రాలను జిల్లా స్పెషల్ ఫ్లైయింగ్ స్క్వాడ్ టి.పద్మ బృందం పరీక్షలు జరిగిన తీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బోధన్ డివిజన్‌లోని 12పరీక్ష కేంద్రాలలో 3431 విద్యార్థులకు గాను 3,330 మంది హాజరు కాగా, 101మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని అధికారులు తెలిపారు.

## మారుతి ఆలయ హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం/బోధన్ :** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మారుతి మందిర ఆలయ హుండిని శనివారం లెక్కించారు. 8నెలలుగా ఉన్న హుండీలను ఆలయ అధికారులు శనివారం లెక్కించారు. రూ. 43,708 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవదాయ శాఖ పర్యవేక్షణ అధికారి చిన్నయ్య హాజరై హుండిల లెక్కింపు పక్రియను పర్యవేక్షించారు. భక్తులు సైతం హుండి లెక్కింపులో పాల్గొని సహకరించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రాములు, మాజీ ఛైర్మన్ గుండేటి శంకర్, ఆలయ అర్చకులు ప్రవీణ్ శర్మ, సిబ్బంది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా పెంచికలపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ అర్షిన్ తెలిపారు. ఈ శిబిరంలో స్త్రీ రోగాల నిపుణులు, పిల్లల వైద్యులు, కంటి, ఎముకలు, కీళ్లు, దంత వైద్య నిపుణులతో పాటు జనరల్ మెడిసిన్ నిపుణులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండి అవసరమైన చికిత్సలు, సూచనలు అందిస్తారని వెల్లడించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు క్యాంప్‌కు హాజరై ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను విజయవంతం చేయాలని కోరా రు.

## గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాల,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని,ప్రజలు అందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు.సమావేశం అనంతరం అధికారులతో మాట్లాడిన ఆమె జిల్లాలో ఎక్కడా గ్యాస్ సిలిండర్ల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లా ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని,సరఫరా వ్యవస్థను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ప్రజల గృహ అవసరాల కోసం అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గ్యాస్ సిలిండర్ల కొరతపై వస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని,ప్రజలు అనవసరంగా అందోళన చెందకూడదని ఆమె కోరారు.అలాగే జిల్లాలో రైతుల పంటలకు అవసరమైన సాగునీరు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు ప్రభు త్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఈ విషయంలో రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు,కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్,డీఈవో భోజన్న, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్య కవి మొల్లమాంబ జయంతి



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** 16వ శతాబ్దాపు తెలుగు సాహిత్యపు కవి కుమ్మరి ముద్దుబిడ్డ మొల్లమాంబ జయంతి వేడుకలను పట్టణ కేంద్రంలోని శాలివాహన సంఘం భవనంలో అధ్యక్షులు గొల్లపల్లి సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సాధారణ కుటుంబంలో పుట్టిన మొల్లమాంబ తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధి చెందిన గొప్ప కవి అన్నారు. రామాయణం అందరూ చదవాలని సదుద్దేశ్యంతో మొల్ల రామాయణమనే గ్రంథాన్ని సరళమైన భాషలో రాసి విద్య ఎక్కువ లేకపోయినా పట్టుదల భక్తితో ఏదైనా సాధించవచ్చని నిరూపించిన గొప్ప మహిళ అన్నారు.పుట్టుకే కాదు ప్రతిభ మనల్ని గొప్ప వారిని చేస్తుందని నిరూపించి వీరవనిత కొనియాడారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు సాగర్, సుఖేష్, సాయికుమార్, ప్రశాంత్, నిశాంత్, పురుషోత్తం, రాజేశ్వర్, శ్యామ్, రాములు, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కాగజ్ నగర్ మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. శనివారం నుండి ప్రారంభం కానున్న ఈ పరీక్షలు ఏప్రిల్ 13 వరకు ప్రతిరోజూ ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మండల వ్యాప్తంగా 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, మొత్తం 1596 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షల నిర్వహణ కోసం 8 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 8 మంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, 96 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కల్పించామని ఆయన తెలిపారు. విద్యార్థులు ఎటువంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే కేంద్రాలకు చేరుకోవాలని, 9:35 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ నిబంధనను విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించి సహకరించాలని కోరారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్, సాలూరా మండలంలో పదో తరగతి పరీక్షల కోసం 13 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈఓ లు నాగయ్య, రాజమంజుష తెలిపారు. రూరల్ ప్రాంతంలో మూడు పరీక్ష కేంద్రాలు ( జడ్పీహెచ్ఎస్ సాలూరా, జడ్పీహెచ్ఎస్ పెంటకుర్దు, జడ్పీహెచ్ఎస్ అందాపూర్) లలో ఏర్పాటు చేశామని ఎంఈఓ రాజమంజుష తెలిపారు. అదేవిధంగా అర్బన్ ప్రాంతంలో పది పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎంఈఓ నాగయ్య తెలిపారు. గవర్నమెంట్ ఉన్నత పాఠశాల జేసీ బోధన్, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల బిటి నగర్ బోధన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల బోధన్, విజయ మేరి హై స్కూల్, వంశీ హై స్కూల్, విద్యా వికాస్ జూనియర్ కళాశాల బోధన్, ఉషోదయ జూనియర్ కళాశాల బోధన్, విజేత జూనియర్ కళాశాల బోధన్, విజయ సాయి ఉన్నత పాఠశాల బోధన్, విజయ సాయి జూనియ ర్ కళాశాల బోధన్‌లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాలలో మొత్తం 3270మంది విద్యార్థిని, విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం 13మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 13మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 3 అదనపు డిపార్ట్‌మెంటల్ అధికారులు 160 మంది ఇన్విజిలేటర్లు నియమించబడినట్లు వెల్లడించారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు

## మండల అభివృద్ధికి ఐక్యంగా పని చేద్దాం

### సర్పంచ్‌ల అభిప్రాయం

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ చేకూరి అరుణ శేఖర్ ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈవిందుకు మండంలోని పలు గ్రామాల సర్పంచులు హజరైయ్యారు. ఈ కార్యక్రమంలో రేచపల్లి గ్రామ సర్పంచ్ బాస మహేష్, బట్టపల్లి గ్రామ సర్పంచ్ మ్రరిపెల్లి అశ్విని రమేష్, పెంబట్ల సర్పంచ్ కొలపాక రాద రాజు, లచ్యానాయక్ తండా గ్రామ సర్పంచ్ గడ్డం గంగారాం, లక్ష్మి దేవిపల్లి గ్రామ సర్పంచ్ మేకల శేఖర్, నాగునూర్ దామెర రుషేంద్ర శంకర్ రెడ్డి, నాయకపు గూడెం గ్రామ సర్పంచ్ కొత్తూరి పుష్పనాథ్, ఒడ్డెర కాలనీ గ్రామ సర్పంచ్ పల్లపు మాధవి బాపురాజ్, పోతారం గ్రామ సర్పంచ్ మల్యాల జ్యోతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు పరస్పరం అభినందనలు తెలియజేసుకుంటూ మండల అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వ్యాపారవేత్తలు సహకరించాలి

### ఎంపిఒ నజీర్ ఖాన్

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** పారిశుద్ధ్యం పాటిస్తూ వ్యాపారవేత్తలు గ్రామ పంచాయతీలకు సహకరించాలని కోరుతూ ఎంపిఒ నజీర్ ఖాన్ మండలంలోని ఆయా గ్రామాల్లో పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యన్ని పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని,చెత్తను తమ పరిసరాల్లో పారేయడం ద్వారా దోమలు వ్యాపించి అనారోగ్యానికి గురవుతారని,నిత్యం గ్రామపంచాయతీ ద్వారా చెత్తను సేకరించే వాహనంల్లో పారాయలని సూచించారు.అలాగే నివాస గృహాల్లో నీ మహిళలు తడి చెత్తను పొడి చేత్తను వేరుగా బుట్టలను ఏర్పాటు చేసుకొని పంచాయతీ సిబ్బందికి అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ప్రభాకర్,పోలీస్ కానిస్టేబుల్ ఇక్బాల్,వ్యాపారస్తులు,సంతోష్,ఆయా గ్రామా పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ

### ఎస్ఐ అనిల్ కుమార్, ఎంపిడిఒ ఆల్బర్ట్



**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** పెంచికలపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లను పంపిణీ చేశారు. స్థానిక ఎస్ఐ అనిల్ కుమార్, ఎంపిడిఒ ఆల్బర్ట్, సర్పంచ్ భక్తు రాంచందర్ పాల్గొని విద్యార్థులకు వీటిని అందజేశారు. శనివారం నుండి ప్రారంభం కానున్న పరీక్షలకు విద్యార్థులు నిర్ణీత సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని వారు సూచించారు. పరీక్షలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షా నియమాలను పాటిస్తూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఉపాధ్యాయులు కోరారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు యాదగిరి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్



**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** పెంచికలపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ జె తిరుపతి శుక్రవారం పరిశీలించారు. నేటి నుండి ప్రారంభం కానున్న పరీక్షల నేపథ్యంలో కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా సరిపడా ఫర్నిచర్, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్రం పరిసరాల్లో బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలులో ఉంటుందని ఆయన వెల్లడించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ రాజేశ్వర్, చీఫ్ సూపరింటెండెంట్ శ్రీధర్, డిపార్ట్‌మెంట్ అధికారి నీలయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జయంతి ఉత్సవాలకు ప్రజలు తరలి రావాలి



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో మహానీయుల జయంతి ఉత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ నెల 15న ఏర్గట్ల మండల కేంద్రంలో మాన్యవర్ కాన్షిరాం జయంతి మహానీయుల జయంతోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సభ సాయంత్రం నాలుగు గంటల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల నుంచి మహాత్మ, జ్యోతిభా పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను విశ్వసించే బహుజన వాదులు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, బహుజన మహానయుల ఆలోచనలు సమాజానికి దిశా నిర్దేశం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు. జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సావెల్ గంగాధర్, సంజీవ్ థామస్, బెనర్జీ, న్యాయవాది మామిడి రాజేశ్వర్, అంగులి మాలజీ, సామ్రాట్ అశోక్, దళిత సంక్షేమ సంఘం మోర్తాడ్ మండల అధ్యక్షులు మల్లూరి రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## బంబార గ్రామంలో డ్రై డే



**ప్రజాపక్షం / వాంకిడి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండలంలోని బంబార గ్రామంలో డ్రై డే నిర్వహించారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించే లక్ష్యంతో శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. గ్రామంలోని డ్రైనేజీలు, పాత టైర్లు, కూలర్లు, ట్యాంకుల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే ఖాళీ చేయించారు. ప్రజల సహకారం ఉంటేనే గ్రామాన్ని ఆరోగ్యకరంగా ఉంచుకోవడం సాధ్యమని, ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాడే సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ కనపర్తి రామకృష్ణ చారి పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.


# జన్నారం మండలంలో పెరుగుతున్న కోతుల బెడద

### ప్రజల్లో భయాందోళన



**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలంలో కోతుల సమస్య రోజురోజుకు తీవ్రమవుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తోంది. గ్రామాల్లో గుంపులుగా తిరుగుతున్న కోతులు ఇళ్లపైకి ఎక్కి ఆహార పదార్థాలు, ధాన్యం ఎత్తుకెళ్లడంతో పాటు ఇంటి పైకప్పులు, తోటలను ధ్వంసం చేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులు ఇళ్లలోకి చొరబడటమే కాకుండా కొన్ని సందర్భాల్లో ప్రజలపై దాడులకు తెగబడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మూగజీవాల ప్రేమికులు స్పందిస్తూ కోతుల సమస్యను మానవత్వంతో పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, కోతులకు హాని జరగకుండా వాటిని సురక్షితంగా అడవుల్లోకి తరలించాలని సూచిస్తున్నారు. వీటి కోసం ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి కోతుల బెడద నుండి శాశ్వత పరిష్కారం చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మాండ్ల చారి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు హన్మాండ్లచారి, కార్యదర్శి శ్రీహరిచారి, కోశాధికారి తంగిల్లపల్లి శ్రీనివాసచారిలు మాట్లాడుతూ విశ్వంలో విశ్వబ్రాహ్మణులు లేకుండా మానవ మనుగడ జరగదని, అలాంటి మేము వివక్షకు గురవుతున్నామన్నారు. విశ్వబ్రాహ్మణులకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించటంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో నామినేట్ పదవులను ఇవ్వాలన్నారు. విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేక కార్పోరేషన్ పాలకమండలి ఏర్పాటు చేసి 2 వేల కోట్ల నిధులను సమకూర్చాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా, మండల కేంద్రాల్లో రెండు ఎకరాల స్థలం కేటాయించి విశ్వబ్రాహ్మణ కమిటీ భవన నిర్మాణాలు చేపట్టాలన్నారు. 50 సంIIరాలు నిండిన ప్రతి విశ్వకర్మకు వృత్తి పెన్షన్ కింద 5 వేల చొప్పున జీవనభృతి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి రజక సంఘం కార్యదర్శి నారాయణరావు (నాన్ని), రాష్ట్ర బీజేపీ మోర్చా కార్యదర్శి స్వామి యాదవ్‌లు మద్దతు తెలుపుతూ నిరాహార దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శ్రీవిశ్వబ్రాహ్మన విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షులు నరహరి చారి, జిల్లా అధ్యక్షులు మారుపాక కిషన్‌చారి, కార్యదర్శి సుద్దాల శ్రీనివాస్‌చారి, కోశాధికారి నూనె వేణుచారి, జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వప్న, పట్టణ అధ్యక్షులు పూల శంకర్, కార్యదర్శి నర్సింహాచారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీన్, అమరావాజి దశరథ్‌వీర్, పోల ఉష, మాధవి పాల్గొన్నారు.

# ఎదులపాడ్ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు



**ప్రజాపక్షం / తీర్యాణి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఎదులపాడ్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మడావి పార్వతి అంబారావు ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే పాటించారు. దోమల నివారణ కోసం గ్రామ వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేశారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు. అదేవిధంగా దొండ్ల గ్రామస్థులు తమ తాగునీటి బోర్ రిపేర్‌లో ఉందని సర్పంచ్ దృష్టికి తీసుకురాగా ఆమె వెంటనే స్పందించారు. తుమ్రం యాదోరావు ఇంటి వద్ద ఉన్న బోర్‌ను తక్షణమే మరమ్మతు చేయించి నీటి సమస్యను పరిష్కరించారు. దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, ప్రధానోపాధ్యాయుడు చిక్రం భగవంతరావు, అంగన్‌వాడీ టీచర్ కౌసల్య, ఆశా వర్కర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రామారావు పటేల్ సంచలన వ్యాఖ్యలు

**ప్రజాపక్షం/నిర్మల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.సాక్షాత్తు జిల్లా కలెక్టర్ సమక్షంలోనే ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై నిప్పులు చెరిగిన వైనం ఇప్పుడు జిల్లావ్యాప్తంగా పెను చర్చకు దారితీసింది. నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ,గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఏళ్ల తరబడి ఒకే చోటత పాతుకుపోయి వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో కొత్తగా గెలిచిన ఉత్సాహవంతులైన యువ సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేయాలనే తపనతో ఉంటే,ఈ లాంగ్ స్టాండింగ్ సెక్రెటరీలు తమ అనుభవంతో వారిని తప్పుదోవ పట్టిస్తూ,తమ అధిపత్యాన్ని చెలాయిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.ఒకే గ్రామంలో ఆరు ఏడు సంవత్సరా నుంచి తిష్టవేసిన కార్యదర్శులు స్థానిక రాజకీయాల్లో తీలదూర్చుతూ,అభివృద్ధి పనులకు అడ్డు తగులుతున్నారని ఎమ్మెల్యే అరోపించారు.యువ సర్పంచులకు పాలనపై ఉండే అవగాహన లోపాన్ని అసరాగా చేసుకుని,సెక్రెటరీలే గ్రామాల్లో పెత్తనం చెలాయించడం వల్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు అందాల్సిన సేవలు అందడం లేదని అయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి వారిని సహించేది లేదని,జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి,నియోజకవర్గంలోని పాత సెక్రెటరీలందరినీ ఇతర ప్రాంతాలకు బదిలీ చేసి షఫ్లింగ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కలెక్టర్ వేదికపై ఉండగానే ఎమ్మెల్యే ఇంత ఘాటుగా స్పందించడం అధికారుల వర్గాల్లో కలకలం సృష్టించగా,సభలో ఉన్న ప్రజలు,ప్రజప్రతినిధులు మాత్రం ఎమ్మెల్యే వ్యాఖ్యలకు పెద్ద ఎత్తున చప్పట్లు కొడుతూ మద్దతు పలకడం విశేషం. సభను ఉద్దేశించి నేను చెప్పింది వాస్తవం అవునా కాదా?అని ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నకు ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంతో, పంచాయతీ కార్యదర్శులు తీరుపై క్షేత్రస్థాయిలో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతోంది.పారదర్శకమైన పాలన అందించడంలో విఫలమవుతున్న కార్యదర్శులపై విచారణ జరిపి,తక్షణమే బదిలీల ప్రక్రియ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఎమ్మెల్యే వ్యాఖ్యల నేపథ్యంలో రాబోయే రోజుల్లో పంచాయతీ రాజ్ శాఖలో బదిలీల పర్వం ఉపందుకునే అవకాశం కనిపిస్తోంది.

## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేటి నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ముత్యాలి బాయి హమ్మూనాయక్ వెల్ఫేర్ సొసైటి,ఆధ్వర్యంలో మండలంలోని కేజీబీవీ,కుంటాల ఆశ్రమ బాలికల పదవ తరగతి విద్యార్థులకు సొసైటీ అధ్యక్షుడు ఆడే నూర్ సింగ్,ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన పెన్నులు,పాడ్స్,కంపాస్ బాక్స్,తదితర అవసమైన పరీక్ష సమగ్రని అందజేశారు.అంనతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి గ్రేడ్లతో పాస్ కావాలని తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబారావు, కేజీబీవీ ఎస్ఏ రజిత ,ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సమైక్య భవనానికి శుక్రవారం సర్పంచ్ కుర్మె అన్నపూర్ణ మహేందర్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఇందిరా క్రాంతి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి,శిక్షణా కార్యక్రమాలు చేపట్టడానికి ఈ సమైక్య భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ లక్ష్మి రాజారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,బోథ్ బ్లాక్ ఆత్మచైర్మన్ గోర్ల రాజు యదావ్,సీనీయర్ నాయకులు మెరుగు నరసింహ దాస్,అచ్యుతానంద్ రెడ్డి, వార్డు సభ్యుడు కట్ట బుమేష్, వినయ్, పద్మారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి అంజయ్య, భాస్కర్,మహిళా సంఘ నాయకురాళ్లు కట్ట పల్లవి, లావణ్య, గంగామణి,మహిళ సంఘ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తపై అవగాహన




**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ సెక్రటరీ సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం అన్ని వార్డులలో వార్డు ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించామన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడె డ్రైడే అన్ని వార్డులలో వార్డు కౌన్సిలర్లతో నిర్వహించామన్నారు. ఇంట్లో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పట్టణంలోని మంచినీటి వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో క్లీనింగ్ చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరే నాగమణి స్వామి, వైస్‌చైర్‌పర్సన్ సంటి లత నర్సయ్య, వార్డు కౌన్సిలర్ మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదం, ముగ్గురికి గాయాలు

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలం ఎమ్మెస్సీ ఫారం గ్రామ శివారులో నిజామాబాద్ బోధన్ రహదారిపై చోటుచేసుకున్న కారు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్ నుంచి ఎడపల్లి వైపు వెళ్తున్న టీఎస్ 16ఎప్సీ3636 నంబర్ గల కారు ముందు టైర్ పంక్చర్ కావడంతో కారు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కకు వెళ్లిపోయి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఓ బాలికకు, ఓ మహిళలకు, ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి హుటాహుటిన వారిని కారు నుంచి బయటకు తీసి వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# నిర్మల్ వాసులకు వేసవి వినోదం...

పట్టణ శివారులో 'నిర్మల్ వండర్లా' సిద్ధం..!

15న అట్టహాసంగా ప్రారంభం ఆరు ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వాటర్ పార్క్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఎండలు మండిపోతున్న వేళ,వేసవి తాపం నుండి సేదతీరాలనుకునే నిర్మల్ జిల్లా ప్రజలకు ఒక శుభవార్త సెలవుల్లో వినోదం కోసం ఇకపై వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించి హైదరాబాద్,విశాఖపట్నం వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదు.మన నిర్మల్ పట్టణ శివారులోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నిర్మల్ వండర్లా వాటల్ పర్క్ ప్రారంభానికి సర్వం సిద్ధమైంది.స్థానిక యువ పారిశ్రామికవేత్తలు,మిత్రులు కలిసి సుమారు ఆరు ఎకరాల భారీ విస్తీర్ణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దారు.

**అత్యాధునిక హంగులతో -పక్కా భద్రత..**

నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వాహకులు ఈ ప్రాజెక్ట్ విశేషాలను వెల్లడించారు.పిల్లల కోసం ప్రత్యేక ప్లే జోన్లు,సాహసోపేతమైన వాటర్ స్లైడ్లు,ఫ్యామిలిటీ పూల్స్,రెయిన్ డ్యాన్స్ వంటి సౌకర్యాలతో దీనిని నిర్మించినట్లు తెలిపారు.కేవలం వినోదమే కాకుండా,పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తూ నిష్ణాతులైన లైఫ్ గార్డులను నియమించినట్లు పేర్కొన్నారు.ఈ పార్కుకు సంబంధించి ప్రభుత్వం నుండి పొందవలసిన అన్ని కరాల అనుమతులు,ఫైర్ సేఫ్టీ,ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు ఇప్పటికే తీసుకున్నామని స్పష్టం చేశారు.

**పర్యాటక రంగానికి కొత్త ఊపు..**

నిర్మల్ జిల్లాలో పర్యాటక రంగాన్ని సరికొత్త పుంతలు తొక్కించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ వాటర్ పార్క్,స్థానికులకు వినోదాన్ని పంచడమే కాకుండా ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుస్తుందని నిర్వాహకులు తెలిపారు.పర్యాటకులు సేదతీరడానికి అధుఆనతనమైన లాక్ గదులు,నాణ్యమైన అహారం అందించే రెస్టారెంట్,విశాలమైన పార్కింగ్ సదుపాయాలను ఇక్కడ కల్పించారు.అదిలాబాద్,నిజామాబాద్ జిల్లాల నుండి వచ్చే సందర్శకులకు కూడా ఇది ప్రధాన ఆకర్షణగా నిలవనుందని,త్వరలోనే మరిన్ని సాహస క్రీడలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వారు వివరించారు.

**15న ప్రారంభోత్సవం..**

నిర్మల్ జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో మారుమోగేలా చేయాలనే సంకల్పంతో అడుగు వేసిన నిర్వాహకులు,ఈ నెల 15న ఈ వాటతర్ పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. నిర్మల్ పరిసర ప్రాంతాల వారికి ఇది ఒక గ్రో పిక్నిక్ స్పాట్‌గా మారుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.తక్కువ ఖర్చుతో కలిసి అహ్లాదకరంగా గడపడానికి నిర్మల్ వండర్లా సరైన వేదిక అని వారు పిలుపునిచ్చారు.ప్రవేశ రుసుము సామాన్యులకు అందుబాటులో ఉండేలా నిర్ణయించామని ప్రారంభోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.నిర్మల్ వండర్లా సృష్టికర్తలు డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి,నూకల గురుప్రసాద్,గంగిశెట్టి ప్రవీణ్ కుమార్,అర్కిటెక్ట్ జాదవ్, మార్కెటింగ్ మేనేజర్ కత్తికిరణ్, హరిహర ఈవెంట్ సాయి,డైరెక్టర్ అడిచర్ల రాజు,హరికృష్ణ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

**ప్రజాపక్షం/ముధోల్ :** విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని అష్టా గ్రామ సర్పంచ్ విద్యార్థులను పోత్సహించారు.శుక్రవారం అష్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచ్ సందర్శించారు.త్వరలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొన్ని 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి సలహాలు,సూచనలు,అందించారు.విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం నిర్మాణంలో ఉన్న టాయిలెట్ పనులను పరిశీలించారు.పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సంబంధిత వారికి సూచించారు.అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో నిర్వహిస్తున్న ఫ్రైడే డే కార్యక్రమం గురించి కూడా వివరాలు తెలుసుకుని పిల్లలకు పోషకాహారం అందించడపై దృష్టి పెట్టాలని సూచించారు ఈ సందర్భంగా పరీక్ష కేంద్రం ఆఫీసర్ దివ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య,ఎం.ఈ.ఓ రమణ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్,ఉపాధ్యాయులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

సిఐ కె. శ్రీనివాసరావు

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కె. శ్రీనివాసరావు తెలిపారు. శనివారం నుండి ఏప్రిల్ 16 వరకు జరిగే పదవ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని మూడు పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణలో భాగంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సిఐ ఆకాంక్షించారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను ఉదయం 6:00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

# మురిమడుగు పాఠశాలకు సౌండ్ సిస్టం విరాళం

**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలం మురిమడుగు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంగడపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రేణిగుంట ఫౌండేషన్ ప్రతినిధి రేణిగుంట కవితతో కలిసి అజయ్ కుమార్ దంపతులు పాఠశాలకు రూ.25 వేల విలువైన సౌండ్ సిస్టంను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి భారతి, ఉప స ర్పంచ్ రాజశ్రీ, పాఠశాల చైర్మన్ పద్మ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లపై ఆందోళన వద్దు

జిల్లా అవసరాలకు సరిపడా అందుబాటులో ఉన్నాయి

పర్యవేక్షక కమిటీ సమావేశంలో కలెక్టర్ వెల్లడి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** వంటగ్యాస్ సిలిండర్ల విషయంలో ప్రజలు ఎవరు కూడా ఆందోళనకు గురికావల్సిన అవసరం లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లా అవసరాలకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, జిల్లాలో గ్యాస్ కొరత ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యవేక్షక కమిటీ సమావేశం జరగగా జిల్లాలో వంటగ్యాస్ డిమాండ్, సరఫరా తీరుతెన్నులపై సమీక్షించారు. జిల్లాలో 581769 గ్యాస్ కనెక్షన్లున్నాయని, 33 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా జరుగుతోందని శుక్రవారం నాటికి 10850 సిలిండర్లు జిల్లాలో గృహావసరాల కోసం పంపిణీ నిమిత్తం అందుబాటులో ఉన్నాయని వీటికి అదనంగా మరో 5874 సిలిండర్లు జిల్లాకు రానున్నాయని పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సిలిండర్ బుక్ చేసిన వారికి మూడు నుంచి నాలుగు రోజుల వ్యవధిలో గృహావసరాల సిలిండర్లు పంపిణీ చేయబడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌పీజీ సిలిండర్ల పంపిణీని నిశితంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎవరైనా కృతిమ కొరతను సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తే నిత్యావసర సరుకుల చట్టం 1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో డెలివరీ బాయికి ఓటీపీ చెప్పి సహకరించాలని వారి విధులకు ఎవరైనా ఆటంకం కలిగించినట్లయితే అలాంటి వినియోగదారులపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోబడుతాయన్నారు. ఎల్‌పీజీ వినియోగదారులు తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేసుకోవాని, గ్యాస్ ఏజెన్సీల వద్ద ఆన్‌లైన్ కానీ గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్‌లో గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద కేవైసీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు. సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ దిలీప్‌కుమార్, ఎఎస్‌ఓ అరవింద్‌రెడ్డి, డీటీఓ ఉమామహేశ్వర్‌రావు, డీపీఓ శ్రీనివాస్‌రావు, డీడబ్ల్యుఓ పద్మ, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిని కృష్ణవేణి, జిల్లా వ్యవసాయాధికారి వీరస్వామి, ఆర్‌సీఓలు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు, ఎల్‌పీజీ డీలర్లు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు

**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండలంలోని బెండార, సామెల గ్రామ పంచాయతీలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమాన్ని బెండార సర్పంచ్ నాగోసే భాగ్యశ్రీ, సామెల సర్పంచ్ వాడ్గురే సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు వచ్చే గాలి కుంటు వ్యాధి వల్ల రైతులకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, దీనిని నివారించేందుకు ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీకాలు వేయించడం ద్వారా పశువుల మరణాలను అరికట్టవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, మెస్రం, లాలజీ పాల్గొని పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాగోసే అన్నారావు, రాజు, రమేష్, కిరణ్, సాయి, రాంచందర్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



**ప్రజాపక్షం / వాంకిడి :** మహిళలు రాజకీయ, ఉద్యోగ, ఉపాధి రంగాలలో రాణించాలని వాంకిడి మండలం ఖిరిడి గ్రామ సర్పంచ్ అమృత, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామంలో నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడారు. మహిళా కార్మికుల పోరాటాల ఫలితంగానే ఈ దినోత్సవం ఆవిర్భవించిందని, సమాన హక్కుల సాధన కోసం మహిళలు సంఘటితం కావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వీణ బాయి, మాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సండే వాసుదేవ్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు దుర్గం నిఖిల్, కార్యదర్శి వడ్లూరి శ్రీకాంత్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లూరి మల్లేష్, వెంకటేష్, సంతోష్, బాలాజీ, విములబాయి, లక్ష్మి , లింబున పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి

**ప్రజాపక్షం/ముధోల్ :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన బాసర ఐఐఐటీ (ఆర్‌జియుకెటీ)లో వరుసగా జరుగుతున్న విద్యార్థుల అత్మహత్యలు,యూనివర్సిటీలో వేళ్లానుకున్న అవినీతి అక్రమాల పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.శుక్రవారం బాసర ట్రపుల్ ఐటీ ప్రధాన ద్వారం ముందు పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయనమాట్లాడూతూ, ఏటా పదుల సంఖ్యలో విద్యార్థులు ప్రాణాలు తసీకోవడం వెనుక ఉన్న వాస్తవ కారణాలను యూనివర్సిటీ అధికారులు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు.విద్యార్థుల అత్మహత్యలను నివారించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని,క్యాంపస్‌లో విద్యార్థులకు భద్రత కరువైందని అందోళన వ్యక్తం చేశారు.యూనివర్సిటీలో గత రెండేళ్లుగా జరిగిన అడ్మిషన్ల ప్రక్రియ ప్రభుత్వం నుంచి విడుదలైన నిధుల ఖర్చు,వివిధ టెండర్ల ద్వారా చెల్లించిన బిల్లులపై పూర్తి స్థాయిలో విజిలెన్స్ విచారణ జరిపించాలని రాజేశ్వర్ డిమాండ్ చేశారు.మూనివర్సిటీలోని కొన్ని విభాగాల్లో చాపకింద నీరులా ర్యాగింగ్ మహమ్మారి కొనసాగుతోంది.దీనిని అరికట్టడంలో ఆధికారులు,నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలోనూ కనీస వసతుల కల్పనలోనూ వివక్ష చూపుతున్నారని,సమస్యలను ప్రశ్నించే విద్యార్థి సంఘాలను లోపలికి అనుమతించకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆరోపించారు.తక్షణమే బాసర ట్రిపూర్ ఐటీలో విద్యాపరమైన పరిపాలనాపరమైన ప్రక్షాళన చేపట్టాలని,విద్యార్థుల సమస్యలను పరిష్కరించి పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పి.డిఎస్.యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు నోజ్,అక్షయ్,రాకేష్,గౌతం,ప్రసాద్,రాజు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** సారంగాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవతరగతి విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జగిత్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్ ఆద్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరి మల్లేశం, సాంబారి గంగాధర్, తిరుపతి, ఎంఈవో కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



ప్రజాపక్షం / సారంగాపూర్ : సారంగాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవతరగతి విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జగిత్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరి మల్లేశం, సాంబారి గంగాధర్, తిరుపతి, ఎంఈవో కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి ఐక్యంగా పని చేద్దాం

సర్పంచుల అభిప్రాయం



ప్రజాపక్షం / సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ చేకూరి అరుణ శేఖర్ ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈవిందుకు మండంలోని పలు గ్రామాల సర్పంచులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో రేచపల్లి గ్రామ సర్పంచ్ బాస మహేష్, బట్టపల్లి గ్రామ సర్పంచ్ మర్రిపెల్లి అశ్విని రమేష్, పెంబట్ల సర్పంచ్ కొలపాక రాదా రాజు, లచ్యానాయక్ తండా గ్రామ సర్పంచ్ గడ్డం గంగారాం, లక్ష్మి దేవిపల్లి గ్రామ సర్పంచ్ మేకల శేఖర్, నాగునూర్ దామెర రుషేంద్ర శంకర్ రెడ్డి, నాయకపు గూడెం గ్రామ సర్పంచ్ కొత్తూరి పుష్పనాథ్, ఒడ్డెర కాలనీ గ్రామ సర్పంచ్ పల్లపు మాధవి బాపురాజ్, పోతారం గ్రామ సర్పంచ్ మల్యాల జ్యోతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు పరస్పరం అభినందనలు తెలియజేసుకుంటూ మండల అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# హనుమాన్ అర్థ మండల దీక్ష ప్రారంభం

ప్రజాపక్షం/మల్లాపూర్ : వాల్గొండ గోదావరి నది తీరాన ఉన్న శ్రీ హనుమాన్ దీక్ష పీఠంలో హనుమాన్ అర్థ మండల దీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ మేరకు గురుస్వామి బల్యాపల్లి శశికాంత్ శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి దీక్ష స్వీకరించిన స్వాములకు మాలాధారణ చేశారు. దాదాపు 300 మందికి పైగా దీక్షపరులు మాలాధారణ చేశారు. అనంతరం స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

# సమతా సైనిక్ దళ్ ఆవిర్భావ దినోత్సవం




ప్రజాపక్షం / వాంకిడి : సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడే శక్తిగా నిలిచిన సమతా సైనిక్ దళ్ (ఎస్.ఎస్.డి) ఆవిర్భావ దినోత్సవాన్ని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సైనికులు కవాతు నిర్వహించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సెల్యూట్ చేసి నివాళులు అర్పించారు. ఎస్.ఎస్.డి జిల్లా అధ్యక్షుడు దుర్గం సందీప్ మాట్లాడుతూ 1927 మార్చి 13న అణచివేత, కుల అసమానతల నుండి సమాజాన్ని విముక్తం చేసేందుకు అంబేద్కర్ ఈ సంస్థను స్థాపించారని తెలిపారు. ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, సామాజిక మార్పు కోసం శిక్షణ పొందిన ఉద్యమ శక్తి అని పేర్కొన్నారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు మహర్కర్ అశోక్ మాట్లాడుతూ యువతలో శారీరక దారుఢ్యంతో పాటు మేధోపరమైన అవగాహన, క్రమశిక్షణ పెంపొందించడం ఎస్.ఎస్.డి లక్ష్యమని చెప్పారు. అమానుషమైన కుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధ్యయన వర్గాలు, చర్చల ద్వారా రాజకీయ చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ మాట్లాడుతూ యువత పెద్ద సంఖ్యలో ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ ఆర్గనైజర్ రోషన్ ఉప్రే, రమేష్ దొంగ్రే, శ్యాంరావు, లహు దుర్గం, మిలింద్, వెంకటేష్, బుద్ధజి, మార్షల్స్ సాజన్, సుశీల్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి కల్పనా శాఖ, కళాశాల కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా 165 మంది విద్యార్థులకు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీదేవి, జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి బి కిరణ్ కుమార్ తెలిపారు. నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీల సహకారంతో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇటువంటి మేళాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో స్థిరపడాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ డి లక్ష్మి నరసింహం మాట్లాడుతూ కంపెనీలకు, అభ్యర్థులకు మధ్య కళాశాల అనుసంధానకర్తగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ మేళాకు 68 మంది అభ్యర్థులు హాజరుకాగా, మెడిప్లస్ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 8 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనా శాఖ ప్రతినిధి శ్రీనివాసరావు, మెడిప్లస్ ప్రతినిధులు రాజు, శ్రీకాంత్, అధ్యాపకులు ఎం రాజేశ్వర్, జె మహేష్, సతీష్, సానియా పాల్గొన్నారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు



ప్రజాపక్షం/ఎడపల్లి : పదో తరగతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్న దృష్ట్యా ఎడపల్లి మండలంలోని పరీక్ష కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. నేటి నుంచి వచ్చే నెల 13వ తేదీ వరకు కొనసాగనున్న పరీక్షల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు గట్టి చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంతో పాటు జానకంపేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని పదో తరగతి విద్యార్థులు ఈ పరీక్ష కేంద్రాలలో పరీక్షలు వ్రాయనున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో 162మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో 160మంది విద్యార్థులు అలాగే జాన్కంపేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 153మంది, మొత్తం మూడు కేంద్రాల్లో 475మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈ మేరకు పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని అధికారులు తెలిపారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కొండంత అభిమానంతో పాదయాత్ర



ప్రజాపక్షం/ధర్మపురి : ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ధర్మపురి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలని,అదేవిధంగా తమ 11వ వార్డు నుండి తన అభిమాన కౌన్సిలర్ అభ్యర్థి జక్కు పద్మ రవీందర్ భారీ మెజారిటీతో గెలవాలని ప్రార్థిస్తూ కొండగట్టు ఆంజనేయ స్వామికి మొక్కుకున్న కాంగ్రెస్ కార్యకర్త స్తంభంకాడి గణేష్ తను కోరుకున్నవన్నీ సంపూర్ణంగా నెరవేరడంతో అంజన్న మొక్కు చెల్లించుకునేందుకు శుక్రవారం ధర్మపురి నుండి కొండగట్టు వరకు 50 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి కొండంత అభిమానాన్ని చాటుకున్నాడు.ధర్మపురి పట్టణానికి చెందిన స్తంభంకాడి గణేష్ గత 15 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు నమ్మినబంటుగా ఉన్నాడు.ధర్మపురి దేవస్థానం మాజీ అధ్యక్షులు జక్కు రవీందర్ సతీమణి పద్మ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 11వ వార్డునుండి కౌన్సిలర్ గా పోటీచేయగా రాముడి వెంట హనుమంతుడిలా గణేష్ విస్తృత ప్రచారం చేసాడు.తన అభిమాన కాంగ్రెస్ అభ్యర్థి జక్కు పద్మ రవీందర్ గెలవాలని,ధర్మపురి బల్దియాపై కాంగ్రెస్ జెండా ఎగరాలని కొండగట్టు అంజన్నకు మొక్కుకున్నాడు.గణేష్ కోరుకున్నట్లుగా జరగడంతో శుక్రవారం ఉదయం 6 గంటలకు ధర్మపురి నుండి పాదయాత్ర ప్రారంభించి సాయంత్రం కొండగట్టుకు చేరుకుని అంజన్నకు మొక్కు చెల్లించాడు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై పాదయాత్ర చేసిన గణేష్ ను పలువురు అభినందించారు.

# కెరమెరి అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలి



ప్రజాపక్షం / కెరమెరి : గ్రామపంచాయితీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం శుక్రవారం కెరమెరి మండల కేంద్రంలో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పెందూర్ ఆనంద్ రావు, ఎంపీవో సాయిరాం గౌడ్, కార్యదర్శి గణేష్‌తో కలిసి వార్డుల్లో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి, ప్రజారోగ్యమే తమ ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. కేవలం అధికారుల వల్ల మాత్రమే మార్పు రాదని, ప్రజలు కూడా తమ బాధ్యతగా తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య నిర్వహణలో సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లోనే హోమ్ కంపోస్టింగ్ విధానాన్ని అనుసరిస్తే చెత్త సమస్యను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని వారు సూచించారు. కుండీలు, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల నివారణ సాధ్యమవుతుందని హితవు పలికారు. ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యంగా వ్యాపారులు, హోటల్ నిర్వాహకులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తక్షణమే మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వీధుల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి దోమల నివారణ మందు స్ప్రే చేయించారు. మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి సురక్షితమైన నీరు అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ప్రభుత్వ విద్యా వ్యవస్థకు పునాదిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను విస్మరించి,కేవలం ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేయడం సరికాదని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (టిఏడబ్ల్యూహెచ్ఏ) ప్రతినిధులు ఘాటుగా స్పష్టం చేశారు.నిర్మల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కి సమర్పించిన వినతి పత్రంలో వారు తమ ఆవేదనను వెళ్లగక్కారు.ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పాఠశాలల మాదిరిగానే మార్చి 15 నుండి అంగన్‌వాడీలకు కూడా ఒంటిపూట నిర్వహణకు అనుమతి ఇవ్వాలని,అలాగే మే నెలలో టెక్ హోమ్ రేషన్ పంపిణీకి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అంగన్‌వాడీలను కేవలం పోషకాహార కేంద్రాలుగా చూడకుండా,వాటిని పూర్తిస్థాయి ప్రీప్రైమరీ పాఠశాలలుగా గుర్తించి,పని చేస్తున్న వారిని ప్రీ ప్రైమరీ టీచర్లుగా పరిగణించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు గుర్తుచేశారు.అధికార యంత్రాంగం అంగన్‌వాడీలపై అదనపు పనుల భారం మోపుతు,ముఖ్యంగా బీఎల్ఓ వంటి ఇతర శాఖల పనులను అప్పగించడం వల్ల అసలైన విద్యా బోధన కుంటుపడుతోందని వారు ఆరోపించారు.ప్రభుత్వం విద్యను ప్రైవేట్ వ్యాపారానికి బానిస చేయకుండా,సర్కారు బడిని కాపాడి పేద విద్యార్థుల భవిష్యత్తును అంధకారం నుంచి రక్షించాలని వారు హెచ్చరించారు.

# లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాపక్షం / సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం రైతు వేదికలో సారంగాపూర్ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 3లక్షల 25 వేల రూపాయల చెక్కులను, 10 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల చెక్కులను, పెంబట్ల గ్రామానికి చెందిన హన్మండ్ల రాజేశం గల్ఫ్‌లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల ప్రొసిడింగ్ పత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వహీద్, ఎంపిడివో సలీం, ఎస్సై గీత, సర్పంచులు అరుణ శేఖర్, రాధ , అశ్విని, బాస మహేష్, పల్లపు మాధవి, దామెర రుషేంద్ర శంకర్, మ్యాకల శేఖర్, మల్యాల జ్యోతి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.